
www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 28 నవంబర్ 2022





'కోటంరెడ్డి'పై దాడి కేసులో నిందితుడు అరెస్టు



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక చిల్డ్రన్స్ పార్కు సమీపంలోని వాసవినగర్ ప్రాంతంలో నివాసముంటున్న టిడిపి నగర ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిపై జరిగిన కారు దాడికి సంబంధించిన కేసులో నిందితుడు గోగిరెడ్డి నాగ వెంకట రాజశేఖర్‌రెడ్డిని బాలాజీనగర్ పోలీసులు అరెస్టు చేశారని నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగర డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కారు దాడి ఘటనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నిందితుడు వసంతోత్సవ ప్రాంతంలోని సుదర్శన టవర్స్‌లో జి.1 ఫ్లాట్‌లో నివాసి అన్నారు. వైద్య విద్య భ్యసించే సమయంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారుడు ప్రజైసేనారెడ్డి, గోగిరెడ్డి నాగవెంకట రాజశేఖర్‌రెడ్డి స్నేహితులన్నారు. ఆ సమయంలో ఇద్దరి మధ్య ఏర్పడిన పాత వివాదాలను మనసులో పెట్టుకొని శనివారం అకస్మాత్తుగా కోటంరెడ్డి ఇంట్లోకి ప్రవేశం చారన్నారు.ఇంట్లో వ్యక్తులపై దాడిచేసేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కోటంరెడ్డి శ్రీ వాసులరెడ్డి అడ్డుచెప్పలో యరన్నారు. నింది తుడు రాజశేఖర్‌రెడ్డి ఆగ్రహంతో తన కారును వేగంగా రీవర్స్ చేసి అదే వేగంతో కోటంరెడ్డి శ్రీనివా సులరెడ్డిపైకి నడిపారన్నారు. ఆ సమయంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎడమ కాలికి తీవ్రంగా గాయమైందన్నారు. ఈ సమా చారం తెలుసు కున్న బాలాజీనగర్ పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని వైద్యచికిత్సల నిమిత్తం అపోలో వైద్యశాలకు తరలిం చామన్నారు. అదే సమయంలో గాయపడి చికిత్సలు పొందుతున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకు న్నామన్నారు. పోలీసులు నిందితుడిని విచారణ చేసే క్రమంలో బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షలు చేయగా జీరో పాయింట్ నమోదైందన్నారు. అయినప్పటికీ రక్తనమూనా సేకరించి మెరుగైన పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌కు పంపించామన్నారు. ఘటనా స్థలం వద్ద విచారణ సమయంలో పోలీసులకు దొరికిన సాక్ష్యాలు, సిసి పుటేజ్ అన్ని పరిశీలించి నిందితుడిపై అటెంటు మర్డర్ కేసు నమోదు చేశామన్నారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపనున్నట్లు తెలిపారు. బాలాజీనగర్ పోలీసు స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలి

ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి



మాట్లాడుతున్న కె ధనలక్ష్మి

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లందరినీ కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు అందజేయాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఆశా వర్కర్స్ యూనియన్ 5వ జిల్లా మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రారంభమైన మహాసభకు అధ్యక్ష వర్గంగా లక్ష్మి, విజయలక్ష్మి, భాగ్యరేఖ వ్యవహరించారు. ఇటీవల మరణించిన వారికి సంతాపసూచికంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ ఆశా వర్కర్ల పథకం కేంద్ర ప్రభుత్వం అమలు చేసేదని, నిజానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంబం ధం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు, నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ నిబం ధనలు ఏమైతే ఉన్నాయో ఆ నిబంధ నలమేరకు ఆశాలతో పనిచేయించు చాలన్నారు. ఆశాలకు సంబంధం లేనటువంటి అనేక రకాల పనులు రాష్ట్ర ప్రభుత్వం చేయిస్తు న్నారు.దీంతో రాష్ట్రంలో మాతా శిశు సంరక్షణ అనేది వక్రదారి పట్టిందన్నారు. నేడు అనేక రకాల వ్యాధులకు సంబంధించి ఆశాలతో ప్రభుత్వం పనిచేయించు చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లందరినీ కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు అందజేయాలన్నారు. ఎఎన్ఎంలుగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీ సమయంలో వెయిటేజీ మార్కులు కేటాయించాలన్నారు. 15,16 ఏళ్లు వైద్యశాలలో పనిచేసిన ఆశా వర్కర్లకు 60 ఏళ్లు వచ్చాయని శాలువా కప్పి ఇంటికి పంపించి వేయడం దారుణమన్నారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు ఏ కారణం చేతనైనా మరణిస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ. 10లక్షలు ఎక్స్‌గ్రేషియాగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలను సాధించుకొనేందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఆశా మహాసభలు జరుగు తున్నాయని, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశావర్కర్లందరూ ఉద్యమించేందుకు సిద్ధం అవుతున్నారన్నారు. అందులో భాగంగానే నగరంలో ఆశా వర్కర్ల 5వ జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు డిసెంబరు 12,13 తేదీలల్లో రాష్ట్ర మహాసభలు విజయనగరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించక పోతే న్యాయ మయిన డిమాండ్స్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.



హాజరైన ప్రతినిధులు

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



కె విజయమ్మ (అధ్యక్షులు)



డి అన్నపూర్ణమ్మ (కార్యదర్శి)

ఆశా వర్కర్స్ యూనియన్ 5 జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కె.విజయమ్మ, దుగ్గిరాల అన్నపూర్ణ కోశాధికారిగా పి. మధుసూదన లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు 19 మంది కమిటీ సభ్యులుగా 9 మంది ఆఫీస్ బ్యారర్లుగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి. ప్రసాద్, కార్యదర్శి కె.పెంచలనర్సయ్య, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌భీ పాల్గొని ప్రసంగించారు.



మాట్లాడుతున్న యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సురిబాబు

కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలి : యుఇఇయు

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక కొండాయపాళెం విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రాంతంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ పతాకా విష్కరణ నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా నగర 74వ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుఇఇయు రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు, సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, బిసి సెక్షన్ ఎసి పి.చిన్నయ్య ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో 23,000 పైగా కాంట్రాక్టు కార్మికులు వివిధ రకాల పేర్లతో విధులు నిర్వహిస్తున్నారన్నారు. విద్యుత్ సంస్థ అభివృద్ధిలో కీలకంగా వ్యవహ రిస్తున్నారు. పాదయాత్రలు చేసే సమయంలో ప్రస్తుత సిఎం పలు మార్లు కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీని విస్మరించారన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయని పక్షంలో రెగ్యులరైజేషన్ కోసం రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపులో భాగంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. నూతన కమిటీని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.రామయ్య, పి. కష్ణ ప్రకటించారు. అధ్యక్ష, కార్యదర్శులుగా దండు సునీల్ , షేక్ ఆరీఫ్, కోశాధికారిగా ఎండి మౌలా కార్యదర్శి షేక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎ. శరత్ బాబు, డిప్యూటీ కార్యదర్శిగా బి. శివ శంకర్, ఉపాధ్యక్షులుగా పెంచలయ్య, వీరి కుమార్,ఎస్.కె. మౌలాలి, కిషోర్, ఎస్.కె. ఇమామ్, అశోక్, సహాయ కార్యదర్శులుగా బి. రామచంద్, వంశీ, మహేష్, కమిటి సభ్యులుగా మదిన్, మనోజ్, ఉపేంద్ర, శివ, మహేంద్ర, భాస్కర్, రవి, చలపతి జనార్ధన్, నాగరాజుల ను ఎన్నకున్నారు. యుఇఇ యు రాష్ట్ర సహాయ కార్యదరి పెంచల ప్రసాద్, కార్యదరి జి. నాగయ్య, యుఈసి డబ్ల్యూయు ,ఎస్‌పిడిసిఎల్ కమిటీ ప్రధాన కార్యదరి బొజ్జ సుమన్, రూరల్, కావలి డివిజన్ అధ్యక్షులు గోగుల మహేష్, తంబి నాంచారయ్య పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల రక్షణకు చట్టం తేవాలి



రజకవృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కరయ్య

ప్రజాశక్తి-నెల్లూరు :రజకులపై జరుగుతున్న దాడులను నిలువరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రాష్ట్ర రజకవృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.భాస్కరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం మినీ హాలులో రజకుల ఆత్మీయ జిల్లా సదస్సు నిర్వహిం చారు. ఈ సదస్సుకు రజకవృత్తిదారుల సంఘం నాయకులు నేరెళ్ల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. భాస్కరయ్య మాట్లాడుతూ అత్యాచారాలు, గ్రామ బరిష్కరణలు వంటి పలు రకాలుగా రజకులపై దాడులు జరుగుతు న్నాయన్నారు. వాటిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర పభుత్వం స్పందించి ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం మాదిరిగా రజకుల భద్రత కోసం సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. మరో ముఖ్యఅతిథి డాక్టర్ తిరుపాల్ మాట్లాడుతూ రజకుల సమస్యలు పరిష్కారం కోసం సంఘాల నాయకులందరూ కలిసి ఐక్యంగా పనిచే యాలన్నారు. ఈ సదస్సులో రజక సంఘాల నాయకులు పాతపాటి రాధాకష్ణ. గంధం అంకయ్య. ఆములూరు వెంకటేశ్వర్లు. వత్తి సంఘాల నాయకులు కటికాల వెంకటేశ్వర్లు. గుంజి దయాకర్. రజక వత్తిదారుల సంఘం నాయ కులు రేకుల గుంట అంకయ్య. నేరెళ్ల శ్రీని వాసులు. బొప్పరాజు వెంకటేశ్వర్లు. ప్రసం గించారు. సదస్సులో నాయకులు బ్రహ్మదేవి వేదవతమ్మ దేవరకొండ వెంకటేశ్వర్లు. వందేటి సురేంద్ర. కోమటిగుంట్ల కష్ణ. పొట్టి పాలెం ప్రభాకర్. ఎన్ వి రమణయ్య పాల్గొన్నారు.

నూతన జిల్లా కమిటీ ఎన్నిక

రజకుల ఆత్మీయ జిల్లా సదస్సు అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నిక చేశారు. ఈ కమిటీ గౌరవాధ్యక్షులుగా పొట్టే పాలెం చంద్రమౌళి , కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నేరెళ్ల శ్రీనివాసులు,రేకులకుంట అంకయ్య. ఉపాధ్యక్షులుగా పందేటి సురేంద్ర, బ్రహ్మదేవి వేదవతమ్మ. సహాయ కార్యదర్శిగా బొప్పరాజు వెంకటేశ్వర్లు, గౌరవ సలహా దారులుగా డి వెంకటేశ్వర్లులతోపాటు మరో 19 మంది కమిటీ సభ్యులతో 26 మందిని ఏకగ్రీవంగా ప్రకటించారు.

క్రీడా మైదానాల ప్రయివేటీకరణ సరికాదు




నిరసన వ్యక్తం చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం 'పే అండ్ ప్లే' విధానం అమలు పేరుతో క్రీడా మైదానాలను సైతం వదిలిపెట్టకుండా ప్రయివేటీకరణ చేసేందుకు నిర్ణయించుకోవడం దారుణమని డివైఎఫ్ఐ రూరల్ కమిటీ పేర్కొంది. ఆదివారం నగరంలోని ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో ప్రభుత్వ ఆలోచన విధానాన్ని వ్యతిరేకిస్తూ క్రీడా మైదానాలు ప్రయివేటీకరణ చేస్తే క్రీడాకారులకు జరిగే అన్యాయాన్ని వివరిస్తూ ముద్రించిన కరపత్రాల పంపిణీ కార్యక్రమం డివైఎఫ్ఐ రూరల్ ఆధ్వర్యంలో చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రూరల్ కమిటీ కార్యదర్శి కండె కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ క్రీడ మైదానాలు స్టేడియం లను, ఇండోర్ స్టేడియాలను స్విమ్మింగ్ పూల్స్, జిమ్ సెంటర్లను పేఅండ్ ప్లే పేరుతో ప్రైవేటు కాంట్రాక్టర్లకు లీజుకి ఇవ్వడం అన్యాయమన్నారు. పే అండ్ ప్లే విధానం వల్ల ప్రతిభ ఉండే క్రీడాకారులు క్రీడలకు దూరమయ్యే పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే క్రీడా మైదానాలను ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఉపాధ్యక్షులు దేవ తాటి సతీష్, కోశాధికారి డబ్బుగుంట శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు దేవా, సనత్ ,డివైఎఫ్ఐ మాజీ నాయకులు పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

'మంచు'తో అవస్థలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :ఆదివారం ఉదయం విఫరీతంగా మంచు కురిసింది. వాతా వరణంలో మార్పులు చోటుచేసుకున్న నేపథ్యంలో ఇటీవల వర్షాలు కురిశాయి. రోజూ మంచు వాలు తోంది. ఈ క్రమంలోనే ఆదివారం ఉదయం విఫరీతంగా మంచు కనిపించింది. ఉదయం 9 గంటల వరకూ మంచు తగ్గలేదు. ప్రధాన రహదారులు మంచుతో కనిపిం చాయి. దీంతో వాహనాలు నడిపే వారు లైట్లు వేసుకొని, నెమ్మదిగా వెళ్లాల్సి వచ్చింది. మండలంలోని కాకుటూరు- బడేవారిపాలెం మధ్య ప్రధాన రహదారికి ఇరువైపులా చెట్లు ఉంటాయి. ఆ చెట్ల మధ్యన కమ్మేసిన మంచులో వాహనాలు వెళ్తుంటే చూపరులను ఆకట్టుకునేలా కనిపించింది.



మంచుతో కమ్మేసిన రోడ్డు



దుప్పట్లు అందజేస్తున్న దృశ్యం

పేదలకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు :పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు బివి రమణ ఆదివారం మార్కాపురం ఏకలవ్య నగర్‌లో పేదవాళ్లకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అమ్మ వెల్ఫేర్ సొసైటీ ఆర్గనైజర్ బివి రమణ దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ప్రముఖ సేవా కార్యకర్త గీతా భవాని, రాజు పాల్గొన్నారు. బి విరమణను సన్మానించారు.

నేడు ఓగూరుకు ఎంపి, ఎంఎల్ఎ రాక

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు మండలం ఓగూరు సచివాలయ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొంటారని వైసిపి తెలిపింది. ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్ఎమానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసు కుంటారని వైసిపి ఓగూరు వైసిపి నేతలు వెల్లడించారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :పట్టణంలోని అంకమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు జరుగు తున్నాయి.ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పిలుపు మేరకు పిలుపు మేరకు దాతలు స్పందిస్తున్నారు. ఆదివారం పట్టణం గుర్రం వారిపాలెం కు చెందిన తానికొండ వంశానికి చెందిన మూడు తరాల వారు నాలుగు గ్రాముల బంగారానికి నగదు రూపంలో శ్రీ అంకమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. తానికొండ కోటయ్య భార్య వెంకటలక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి ముని మనవడు సురేంద్ర రూ.5,116, తానికొండ సుబ్బారావు భార్య శేషమ్మ రూ.5,116, తానికొండ శ్రీనివాసులు భార్య లక్ష్మీరాజ్యం రూ.5,116 తానికొండ రవి భార్య పద్మ రూ.5,116 విరాళంగా అందజేశారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు ఆవుల మాధవరావు, మాదాల మాల్యాద్రి పాల్గొన్నారు.

చంద్రబాబు కుటుంబంపై

నోరుపారేసుకోవొద్దు : టిడిపి



ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి -కందుకూరు :టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కుటు ంబం గురించి వైసిపి నేతలు నోటికొచ్చినట్లు మాట్లాడితే తాటతీస్తామని కందుకూరు నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హెచ్చరించారు. చంద్రబా బు నాయుడుతో పాటు లోకేష్ పైన తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఆదివారం ఒక ప్రకటనలో ఖండించారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలి : సిఐటియు



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

ప్రజాశక్తి -కందుకూరు : ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ అజయ్ కుమార్ కోరారు. కందుకూరు సిఐటియు పట్టణ మహాసభ స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో డి రామ్మూర్తి అధ్యక్షతన ఆదివారం జరిగింది.మహాసభ సందర్భంగా సిఐటియు జెండాను ఆర్ బ్రహ్మానందం ఆవిష్కరించారు. ఈ మధ్య అనారోగ్యంతో చనిపోయిన సిఐటియు నాయకులు మాగంటి మనోజ, ఓ రామకోటయ్య చిత్రపటాలకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ అజయ్ కుమార్, కందుకూరు పట్టణ నాయకులు వి శరత్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. సిఐటియు నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ మాట్లాడుతూ కరోనా కాలంలో ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులను కాపాడటంలో విఫలమైందన్నారు. ప్రభుత్వాలు చెబుతున్న దాని ప్రకారం కనీస వేతనం అంగన్‌వాడీ, ,ఆశ ,స్కీం వర్కర్లకు అమలు జరగటం లేదన్నారు. సిఐటియు కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ గత సిఐటియు చేసిన కార్యక్రమాలని వివరించారు. భవిష్యత్తులో నూతన కమిటీని ఎన్నిక చేసుకొని ఉద్యోగ, కార్మిక సమస్యల మీద పనిచేయాలని కోరారు. సిఐటియు పట్టణ నాయకులు ఎస్ పవన్ కుమార్, టి వెంకట్రావు ,ఎం రవి ,డిఎం రాయుడు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా సిఐటియు మహాసభలను ఉద్యోగ ,కార్మిక వర్గం జయ ప్రదం చేయాలని మహాసభల జయప్రదానికి తమ వంతు కషి చేయాలని పిలుపునిచ్చారు.

సిఐటియు నూతన కమీటి ఎన్నిక

ఈ సందర్భంగా కందుకూరు పట్టణ సిఐటియు నూతన అధ్యక్షులుగా డి రామ్మూర్తి, కార్యదర్శిగా ఎస్కే సల్మా ,కోశాధికారిగా వీ శరత్ , ఉపాధ్యక్షులుగా ఎస్ఏ గౌస్, ఏ అనురాధ, ఝాన్సీ, సహాయ కార్యదర్శిగా ఎస్కే పర్వీన్, సుల్తానా, ఉమామహేశ్వరి, రహమతున్నిసా ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా సిహెచ్ మల్లికార్జున్ ,ఏ శ్రీనివాసరావు, టి ఆదామ్ ,బి రమణయ్య ,ఒంగోలు భాష ,బీ సీను, భాస్కర్ ,డి శేషమ్మ ,జి రమేష్, హరిబాబు, పి నరసింహ ఎన్నుకున్నారు. ఆర్ బ్రహ్మానందం మాట్లాడారు.



డి రామ్మూర్తి (అధ్యక్షులు)



ఎస్‌కె సల్మా (కార్యదర్శి)

ముస్లిములకు న్యాయం చేయాలి

నెల్లూరు :లింగమనేనిపల్లికి చెందిన పెత్తందారులు గ్రామానికి చెందిన భూమిలో 16 ఎకరాల శ్మశానికి కావాలంటూ దౌర్జన్యంగా జెసిబిలతో ఏర్పాట్లు చేస్తున్నారని, వాస్తవానికి ఆ స్థలాన్ని ముస్లిములకు ప్రభుత్వం కేటాయించి పట్టాలు పంపిణీ చేసిందని, పరిశీలించి బాధిత ముస్లిములకు న్యాయం చేయాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షులు పి.శ్రీరాములు కోరారు. ఈ మేరకు ఆయన కలెక్టర్‌కు మెయిల్ ద్వారా వినతిపత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని ఉదయగిరి మండలం, బండగాని పల్లి రెవెన్యూ పరిధిలోని లింగమనేనిపల్లి గ్రామం వద్ద సర్వే నెంబర్ 375 లొ ఉన్న ప్రభుత్వ భూమి సుమారు 70 ఎకరాల్లో స్థానిక పేద ముస్లిములకు చెందిన 36 కుటుంబాలకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిందన్నారు. ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసి 20 ఏళ్లందన్నారు. జామాయిల్ వేసుకొని జీవిస్తున్నారు. శనివారం ఆ గ్రామానికి చెందిన పెత్తందారులు గ్రామ స్మశానానికి స్థలం కావాలంటూ దౌర్జన్యంగా నిర్మాణ పనులు ప్రారంభించారన్నారు. దీనిపై విచారించి న్యాయం చేయాలని జిల్లా రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.



మాట్లాడుతున్న ఆవాజ్ జిల్లా కార్యదర్శి రషీద్

29న రక్తదాన శిబిరం : ఆవాజ్

ప్రజాశక్తి-నెల్లూరు : ఈనెల 29 ఆవాజ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ తెలిపారు. ఆదివారం నగరంలోని రామచంద్ర రెడ్డి భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి రషీద్ మాట్లాడారు. 29నవంబర్ 2002లో ఏర్పాటు అయిందని అప్పటినుంచి అభివద్ధి, భద్రత, లౌకికత్వం ఈ మూడు అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల్లో మైనారిటీల హక్కుల కోసం సమస్యల పైన పనిచేస్తుందన్నారు. ఆవాజ్ ను మరింత విస్తతంగా చేసేందుకు ఆవాజ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలో సిఐటియు ఆఫీస్ (పూలే విగ్రహం) వద్ద 29 నవంబర్ 2022న రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ రక్తదాన శిబిరంలో ప్రజాసంఘాలు, లౌకికవాదులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ మాట్లాడారు. ఆవాజ్ నగర కార్యదర్శి షేక్ రియాజ్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఎం భాష, షేక్ గౌస్ పీర్, నగర అధ్యక్షులు షేక్ ఫయాజ్ పాల్గొన్నారు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -పొదలకూరు :మండలంలోని మహ్మదాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కేన్సర్ వ్యాధికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రమేష్ ఆదివారం పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరానికి జిల్లా వైద్యశాల నుంచి క్యాన్సర్ చికిత్స విభాగం మెడికల్ టీం వస్తు న్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో అన్ని రకాల క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

కృష్ణ అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానం

ఉచితంగా సినిమా ప్రదర్శన



కృష్ణచిత్రపటానికి నివాళి అర్పిస్తున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :సినీహీరో, సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ దశదిశ కర్మ సందర్భంగా మండలంలోని పోకూరులో అభిమానుల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం చేశారు. బస్టాండ్ సెంటర్‌లో జివిఎస్ సినిమా థియేటర్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. తొలుత కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. థియేటర్ యజమాని ఘట్టమనేని సీతయ్య మాట్లాడుతూ కృష్ణ మంచి వ్యక్తి అని, రాజకీయాలకు అతీతంగా పని చేశారన్నారు. ఆయనను కలిసేందుకు వెళితే ఎంతో అభి మానంతో పలుకరించేవారని పేర్కొన్నారు. కృష్ణ తనయుడు మహేష్‌బాబు సినిమారంగంలో హీరోగా ఉంటూ ఎందరో పేదలకు గుండె ఆపరేషన్లు చేయించారని గుర్తు చేశారు. అనంతరం వెయ్యి మందికి పైగా వచ్చిన అభి మానులు, స్థానికులకు అన్నదానం చేశారు. దేవదారి బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. మాజీ సర్పంచ్ గట్టమనేని వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటిసి గట్టమనేని వీరమ్మ కుమారుడు గట్టమనేని సుబ్బారావు, మాజీ ఎంపిటిసి పొడపాటి నరశింహం, పోకూరు సర్పంచ్ పర్రె కనక రత్నం, శివమ్మ గారి శ్రీను, గట్టమనేని వెంకటేశ్వర్లు కార్యక్రమానికి సహకరించారు. కందుకూరు, కావలి నుంచి అభిమానులు గన్నవరం కొండప నాయుడు, ఉప్పలపాటి నరశింహరాజు, స్థానికులు దొండె మద్దెల నాగభూషణం, మాధవ, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. కృష్ణ కుమారుడు మహేష్‌బాబు సినిమా 'సరిలేరు నీకెవ్వరు'ను రోజంతా ఉచితంగా ప్రదర్శించారు.

సిఐటియు నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -ఉలవపాడు

సిఐటియూ ఉలవపాడు మండల 5వ మహాసభ స్థానిక లిటిల్ ఏంజిల్స్ స్కూల్ వద్ద వాకా. లతారెడ్డి అధ్యక్షతన జరిగాయి. మహాసభల ప్రారంభంలోనే సిఐటియు ఉద్యమంలో పనిచేసి మతి చెందిన మాగంటి మనోజకు జోహార్లు అర్పించారు. మహాసభలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి జవిబి కుమార్, మరో జిల్లా కార్యదర్శి కోలగట్ల సురేష్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను విస్మరించి, కార్పొరేట్లు అయిన అంబానీ, అదానిల సేవలో ఉన్నారన్నారు. వారికి దేశ సంపదను, అత్యధిక లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టి యత్నాలు చేస్తున్నారన్నారు. వారి కోసమే కార్మిక చట్టాలను మార్చివేసి 4 లేబర్ కోడ్‌లను తెచ్చారని తద్వారా కార్మికుల హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వాలు దష్టి సారించాలంటే పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా వాకా.లతారెడ్డి, ఎస్‌డి.గౌస్ భాషా లు ఎన్నిక కాగా, కోశాధి కారిగా వీసం.విజయ్ ఉపాధ్యక్షులుగా ఎస్‌డి.జహీర్, సవరం. శ్రీనివాసులు, కత్తి బుజ్జమ్మలను, సహాయ కార్యదర్శులుగా సిహెచ్. ఇందిరావతి, ధన్యాసి. కోటేశ్వరమ్మ, గంజి శ్రీనివాసులు ,కమిటీ సభ్యులుగా డి. కోటేశ్వర రావు, చిమటా శ్రీనువాసులు, ఎం పద్మ, ఎ సీతారత్నం ఎన్నికయ్యారు. పిటిపి, ఆటో, అంగన్వాడీ, పంచాయతీ, మధ్యాహ్న భోజనం,ఆశా వర్కర్లు హాజరయ్యారు.



సిఐటియు నూతన కమిటీ సభ్యులతో నాయకులు





రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి -గుడ్లూరు : ద్విచక్ర వాహనంపై కావలి నుంచి ఒంగోలు వైపు ప్రయా ణిస్తున్న ఇద్దరు చోదుకులను గుర్తు తెలియని వాహనం వెనుక వైపు నుంచి ఢీకొట్టి వెళ్లిపోయింది. ద్విచక్ర వాహనం మీద ప్రయాణిస్తున్న ఒకరు మరణిం చగా, మరొక యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మొచర్లబి వీరేపల్లి మధ్యలో జాతీయ రహదారిపై ఆదివారం జరిగింది. తీవ్రంగా గాయపడిన యువకుడిని హైవే మొబైల్ పోలీసులు కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతిచెందిన వ్యక్తి దగ్గర ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గాయాలైన వ్యక్తి ఆధారాలు చెప్పే స్థితిలో లేకపోవడంతో వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు..

'సంయుక్త' ఆధ్వర్యంలో వైద్య శిబిరం


శిబిరం ప్రారంభిస్తున్న జెట్టి నాయకులు కావయ్య

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో స్థానిక వెంగళరావు నగర్లో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించారు. వచ్చిన రోగులకు షుగర్ టెస్ట్, బిపి, రెడ్‌క్రాస్ సహకారంతో బ్లడ్ గ్రూప్, పరీక్షలు ఉచితంగా చేశారు. అనంతరం రూ.200కే రెండు నెలలకు సరిపడా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో కావలి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ సుధీర్ కుమార్ రెడ్డి, డాక్టర్ పి.శ్రీధర్, డాక్టర్ ఎ.ఋషింద్ర, డాక్టర్ పి.శివ ప్రసాద్ పాల్గొని రోగులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి జి.వంశీ, వి.శ్రీనాథ్, ఎస్.శ్రీరామబ్రహ్మం, జె.గంగాధర్, బి.భార్గవ్, జె.అనిల్‌కుమార్, ఎస్.నరేష్, జి.సుజన్, టి.శివకుమార్, ఎం.క్రిష్ణ కిషోర్ సహాయ సహకారాలు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ జెట్టి శేషారెడ్డి ట్రస్ట్ కన్వీనర్ కావయ్య, పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న రోగులకు వైద్యులు వ్యాధులు రాకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ కార్యక్రమానికి సపోర్ట్ చేసిన డాక్టర్ విజవాడ రవికుమార్, బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత చీఫ్ మేనేజర్ ఎం.చంద్రశేఖర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.అజితోబాబు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్.శివప్రసాద్‌రెడ్డి, పి.జానకిరామ్, జి కళ్యాణి, ఎ.రమణయ్య, బుర్రా రఘుకుమార్ రెడ్డి, ఎల్వీర్ ప్రసాద్ రావు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

వీధి దీపాలు ప్రారంభం



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని ఇందుకూరుపేట బిట్-2 కొత్తూరులోని జగనన్న లేఅవుట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను ఆదివారం వైసిపి నాయకులు గుణపాటి సురేష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన స్వల్ప కాలంలోనే నూతన హంగులతో లేఅవుట్‌ను తీర్చిదిద్దిన గ్రామ సర్పంచ్‌ను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమవరపు వెంకటకృష్ణ రెడ్డి, సిబిటియు అధ్యక్షులు ఎస్‌కె చాన్‌బాషా, భానునాయుడు, వాసు, తదితరులున్నారు.

జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్‌కు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : 'సెంట్ మార్క్స్ చిల్డ్రన్ హోమ్‌'లో ఆదివారం జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గడియాళ్ల యస్థానిన్ బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కరిముల్లా బాషా మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ వర్గాలకు చెందిన నిరుపేదలకు ఉద్యోగం, విద్యా, పెళ్లి కానుకలు తన సొంత నిధులు ఖర్చు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తూ అనేక పదవుల్లో ప్రాధాన్యం కల్పిస్తున్న ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు అసోసియేషన్ నాయకులు ఆయనను పూలమాలలు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముర్షుబా హుస్సేన్, బిఎస్‌ఎ కోఆర్డినేటర్ విద్యాసాగర్, చిల్డ్రన్ హోమ్ డైరెక్టర్ సందీప్, సభ్యులు సందాని, సుభాని, చోటా మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

అంబలం పూజ జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గంలోని అయ్యప్ప స్వాముల భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామి అంబలం పూజ జయప్రదం చేయాలని ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి శాంతి కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ సోమవారం ఉదయగిరి అన్నపూర్ణ నగర్‌లోని అయ్యప్ప స్వామి అంబలం పూజ సాయంత్రం 4 గంటలనుండి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం



ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అంటూ రాష్ట్ర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మాజీ జెడ్‌పి ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలకు వివరించేందుకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పిలుపుతో మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు ఆదేశాలతో డిసెంబర్ 1 నుండి చేపట్టే రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం నియోజకవర్గంలో ఉదయగిరిలో మొదటగా ప్రారంభం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను విస్మరించి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులను గురిచేస్తూ సంక్షేమం అభివృద్ధి చూపలేదని ధ్వజమెత్తారు. నవరత్నాల పేరుతో పెట్రోల్, నిత్యావసర ధరలు, బస్సు ఛార్జీలు పెంచడంతో రాష్ట్ర ప్రజలు ఇదేమి ఖర్మ అంటున్నారని దుయ్యబట్టారు. అధిక కరెంటు రోజుకు మారే మద్యం బ్రాండ్లతో రాష్ట్ర రాబడిని కల్పితంగా చెప్పుకోలేక స్వప్నంలో పంట పోలాలను ఇచ్చిన రైతులు ఇదేమి ఖర్మ అంటూ తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. మండల అధ్యక్షులు బయన్న, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, మాజీ జెడ్‌పిటిసి కలిసిల జోషి, సీనియర్ టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మండల బిసి అధ్యక్షులు నరసింహ రాజు, ఎస్‌సిసెల్ నాయకులు రాజా, మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు వెంకట సుబ్బయ్య, మండల ఉపాధ్యక్షులు చల్లకొలను రమణయ్య, బిసి నాయకులు నరసింహారావు, మహబూబ్‌బాషా, వెంకటేశ్వర్లు, అరుణమ్మ, రామోహన్ పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని కొండమీద కొండూరు, కవ్వురుపాడు గ్రామాలలో ఆదివారం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని కొండమీద కొండూరు గ్రామ సచివాలయం పరిధిలోని కవ్వురుపాడు గ్రామానికి చేరుకున్న ఎంఎల్‌ఎకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. మండల వైసిపి నాయకులు పందిప్రెడ్డి సుబ్బారెడ్డి, మండల జిల్లా పరిషత్ సభ్యులు పందిప్రెడ్డి రాజేశ్వరమ్మ, కవ్వురుపాడు గ్రామ వైసిపి నాయకులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు, అయ్యప్ప వైసిపి నాయకులు దగ్గుమటి వెంకటేశ్వర్లు రెడ్డి, గోనెల శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్ గోనెల సరస్వతమ్మ, ఇతర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జానపద గేయాలపై 'మంచిమాట'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కనుమరుగవుతూ, కన్నీరు పెడుతున్న తెలుగు జానపద గేయాల ఉత్కానతనం గురించి గౌరవనీయులు డాక్టర్ ప్రసాద్ (తెలుగు పండితులు) 'మంచిమాట'గా వివరించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రమణయ్య, అధ్యక్షులు గోవిందరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, ప్రతినిధులు చలమయ్య, సుబ్బారాయుడు, శేషారెడ్డి, సుబ్రమణ్యం, కొల్లా వెంకటేశ్వర్లు, సుబ్బయ్య, వెంకటరెడ్డి, రామయ్యస్వామి, యానాదిరెడ్డి, అవధ్, రాఘవేంద్రరావు, శ్రీనివాసరాజు, కె.రవీంద్రకుమార్, మల్లికార్జున, భాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మ దేవతకు ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని వాసిలి గ్రామంలో వెలసియున్న అంకమ్మ దేవతకు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అంకమ్మ దేవతను పూలమాలలు వేసి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

లోకేష్ పాదయాత్రతో వైసిపి గుబులు



ప్రజాశక్తి-కావలి : లోకేష్ పాదయాత్ర ప్రకటన వైసిపి నేతల గుండెల్లో గుబులు పుట్టిస్తోందని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ వైసిపి హత్యా రాజకీయాల పార్టీ అని తోపుదుర్తి వ్యాఖ్యలతో మరోసారి రుజువైందన్నారు. శవ రాజకీయాలు, హత్యా రాజకీయాలు వైసిపి పుట్టుకలోనే ఉన్నాయన్నారు. నారా లోకేష్‌ను చూసి వైసిపి గజగజా వణుకుతోందన్నారు. పరిటాల రవి హత్య వెనక వై.ఎస్.జగన్ హస్తం ఉందని తోపుదుర్తి వ్యాఖ్యలతో ఒక్క పరిటాల హత్య మాత్రమే కాదని, మద్దెలచెరువు సూరి, మొద్దు శీనులను సైతం హత్య చేయించిందని తోపుదుర్తి వ్యాఖ్యలతో యావత్ తెలుగు ప్రజానీకానికి అర్థమైందన్నారు. వై.ఎస్.ఫ్యామిలీలో నాయకులు తమ స్వార్థం కోసం ఎంతటైనా తెగిస్తారనడానికి తోపుదుర్తి వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. లోకేష్ జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించాలన్నారు.

సొంత నిధులతో విద్యుత్‌దీపాలు



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని పున్నూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి నేత పొన్నబోయిన చెంచుకిషోర్ కుటుంబం తొలుత నుంచి ఉన్నత విలువలు కాపాడుకుంటూ గ్రామాభివృద్ధి కృషి చేస్తూ తమకుంటూ ప్రత్యేక గుర్తింపు దక్కించుకున్నారు. ఇందులో భాగంగా గ్రామానికి అవసరమైన విద్యుత్ వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో పున్నూరు ప్రధాన రహదారి వెంబడి శ్రీకృష్ణ మందిరం ముఖద్వారం నుంచి పున్నూరు గ్రామ లోపలి వరకు విద్యుత్ స్తంభాలు, వాటి కావలసిన వీధి దీపాలు తమ సొంత నిధులతో 1లక్ష 20 వేల రూపాయలతో విద్యుత్ దీపాలను వేయించారు. చెంచుకిషోర్ దంపతులు గ్రామానికి చేస్తున్న సేవలకు గ్రామస్తులు హర్షిస్తున్నారు. ఈ సందర్భంగా చెంచుకిషోర్ మాట్లాడుతూ ఈ విషయంలో తనకు పూర్తి సహకారం అందించి త్వరితగతిన పూర్తి చేసిన ఏపి ట్రాన్స్‌కో అధికారులకు గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందుముందు గ్రామంలో ఏ సమస్య వచ్చినా తొలి అడుగు తమదే ఉంటుందని గ్రామస్తులకు భరోసానిచ్చారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య



ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా, వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాల దృష్ట్యా మంచు ప్రభావం అధికమయ్యేందుకు అవకాశం ఎక్కువగా ఉంది. అంతేకాకుండా వాతావరణ ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవిస్తున్నాయి. చలికాలంలో సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్లు సైతం జిల్లాలో విజృంభిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు చలికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య మాటల్లోనే...

ప్రశ్న. జిల్లాలో చలి తీవ్రత ఇప్పుడిప్పుడే పెరుగుతుంది. ఉదయం 8 గంటల వరకు మంచు ఎక్కువగా కురుస్తుంది. ఈ సీజన్‌లో వైరల్ ఫీవర్లు, డెంగీ జ్వరాలు వంటివి వచ్చే అవకాశాలున్నాయి. వీటిని నివారించేందుకు ప్రజలు ఎటువంటి చర్యలు తీసుకోవాలి..?

జవాబు. ఈ చలికాలంలో వైరల్ ఫీవర్లు, డెంగీ జ్వరాలు విజృంభించేందుకు అవకాశాలు అధికంగా ఉన్నాయి. కారణం ఇటీవల కాలంలో జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిశాయి. ఈ వర్షాల వల్ల నీరు కలుషితం కావడమే కాకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచిన కారణంగా విషజ్వరాలకు కారణమైయ్యే దోమలు పెరిగేందుకు అవకాశం ఉంది. ఈ జ్వరాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఫీవర్ సర్వేలు నిర్వహిస్తున్నాం. ఫీవర్ సర్వేలో జ్వరపీడితులు సంఖ్య నమోదైన ప్రాంతాల్లో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు చికిత్సలు అందజేస్తున్నాం. ఈ సీజన్‌లో వైరల్, డెంగీ జ్వరాల నుంచి రక్షణ పొందాలంటే ప్రజలు ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఇంటి చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాల్సి ఉంది. నిల్వచేసిన ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకుండా వేడిగా ఉన్న వాటిని మాత్రమే తీసుకోవాలి. దోమతెరలు విధిగా వాడాలి. ఒకటి రెండు రోజుల కంటే ఎక్కువగా జ్వరం, ఫ్లూ వంటి అనారోగ్య సమస్యతో బాధపడుతుంటే వెంటనే వైద్యుని సంప్రదించి సంబంధిత మేరకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసుకుని మందులు వాడుకోవాలి.

ప్రశ్న. ఈ చలికాలం ప్రజలు ఎటువంటి వ్యాధులతో బాధపడుతారు. వాటి నివారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు. ఈ కాలంలో మంచు తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ఆస్తమా, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా వ్యవహరించాలి. కాచి వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలి. ఈ కాలం చిన్నారులు, వృద్ధులు తీవ్ర అనారోగ్యానికి గురవుతుంటారు. వీరిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండటంతో ఊపిరితిత్తుల సమస్య ఉత్పన్నమౌతుంది. వృద్ధులు, పిల్లలు గట్టిగా దగ్గి గల్లను బయటకు తీసుకొచ్చే శక్తి లేకపోవడంతో ఊపిరి తిత్తుల్లో గళ్ల చేరి ఇన్‌ఫెక్షన్ అధికమై తీవ్ర అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుంది. చల్లటి గాలుల వల్ల ఆస్తమా సమస్యతో బాధ పడుతున్న వారి శ్వాస కోశ నాళాలు కుంచుకు పోవడంతో ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. ఈ పరిస్థితుల్లో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా, నిర్లక్ష్యం చేసినా ప్రాణాపాయ పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రస్తుతం జిల్లాలో కొవిడ్ కేసులు సంఖ్య పెరుగుతుంది. కొవిడ్ వైరస్ శ్వాసకోశ సంబంధిత వ్యాధి కావడంతో ప్రజలు కఠినతరమైన నియమాలు పాటించాల్సి ఉంది. వృద్ధులు మార్నింగ్ వాకింగ్ పేరుతో మంచు కురిసే సమయంలో ఆరుబయట తిరగటం మానుకోవాలి. మఫ్లర్లు, స్వెట్టర్లు వాడుకోవాలి. పిల్లలను ఆరుబయట తిప్పకుండా జ్వరం, ఫ్లూ వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుని సంప్రదించాలి. చలికాలం వృద్ధులకు గుండె పోటు వచ్చే అవకాశం ఉంది. శరీర ఉష్ణోగ్రతలు తగ్గిన సమయంలో రక్తనాళాలు కుంచుకుపోతాయి. ఈ సమయంలో రక్తప్రసరణలో తీవ్ర అంతరాయం కలుగుతుంది. చలికాలంలో అధిగా భోజనం చేయకుండా మితమైనంత తక్కువగా, ఎక్కువ సార్లు భోజనం చేయడం శ్రేయస్కరం.

ముఖాముఖి

ప్రశ్న. వృద్ధులు, పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందించేందుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి..?

జవాబు. రోగ నిరోధక శక్తి తగ్గిన సమయంలో అనారోగ్య సమస్యలు ఒక్కసారిగా బహిర్గతం అవుతాయి. ఈ సీజన్‌లో ఎక్కువగా శ్వాసకోస సంబంధిత వ్యాధులు బయట పడతాయి. శ్వాసకోశ నాళాల సామర్థ్యాన్ని కోల్పోవడంతో వైరస్ సులువుగా శరీరంపై దాడి చేస్తాయి. ఇమ్యూనిటీ సిస్టమ్‌ను పెంచుకొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. పోషక విలువల కూడిన ఆహారం తీసుకోవడం ఎంతో ఉపయోగకరం.

ప్రశ్న. జిల్లాలో పలు స్కానింగ్ సెంటర్లలో పిసిపిఎన్‌డిటి చట్టాన్ని అతిక్రమించి లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ ఆరోపణలు మీ దృష్టికి వచ్చాయా..?

జవాబు. జిల్లాలో పిసిపిఎన్‌డిటి చట్టం పటిష్టంగా అమలు జరుగుతుంది. ఈ చట్టం అమలు తీరును పరిశీలించేందుకు క్రమం తప్పకుండా జిల్లా ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరుగుతున్నాయి. అంతే కాకుండా వారంలో రెండు, మూడు రోజులు క్రమం తప్పకుండా జిల్లాలోని ప్రయివేట్ వైద్యశాలలను, స్కానింగ్ సెంటర్లను, తనిఖీ చేస్తున్నాం. ఈ తనిఖీల సమయంలో రిజిస్టర్లు పరిశీలన చేస్తున్నాం. వాస్తవానికి ప్రయివేట్ వైద్యశాల నిర్వహిం చాలన్నా, స్కానింగ్ సెంటర్లు నిర్వహిం చాలన్నా ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేసే సమయంలో ఈ అనుమతులు ఉన్నాయా లేవా పరిశీలిస్తున్నాం. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలకు నోటీసులు అందజేస్తున్నాం.


మాట్లాడుతున్న కాకు వెంకటయ్య

వివాదాల్లేకుండా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

ముస్లిములకు ఇచ్చిన భూముల్లో శ్మశానం కోసం చదును చేయడం వివాదాలకు దారి తీస్తుందని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య కోరారు. ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిజ్జంపల్లి గ్రామం చెందిన 11 మంది ముస్లిములకు 2003లో ప్రభుత్వం 13.75 సెంట్లు ఎకరాల భూమిని ఇచ్చారని, ప్రస్తుతం లింగంనేనిపల్లి గ్రామానికి చెందిన వారికి శ్మశానం కోసం ఆ భూముల్లో చదును చేయడంతో ముస్లిములు భయభ్రాంతులు చెందుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో తహశీల్దార్ సుల్తాన్ అర్హులైన గ్రామస్తులకు ప్రభుత్వ భూమిని కల్పించారని ఇప్పుడు వారి భూములను శ్మశానం కోసం చదును చేయడం వారిని భయభ్రాంతులకు గురిచేస్తుందని తెలిపారు. సంబంధిత జిల్లా ఉన్నత అధికారుల వెంటనే స్పందించి ముస్లిములకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎపి రైతు సంఘంగా ముస్లిములకు ఇచ్చిన భూములు చదును చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్మశానం కావాలంటే ఇరు వర్గాలతో చర్చించి శ్మశానానికి భూమి చూపాలని ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో వివాదాలు జరగకుండా సామ్రస్యంగా చర్యలు చేసి న్యాయం చేయాలని రైతు సంఘంగా కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో పట్టణ నాయకులు ఫర్దీన్ భాషా, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

ఆటో కార్మిక సంఘం సభ్యత్వ నమోదు



ప్రజాశక్తి-ఇందుకూరుపేట

జిల్లా ఆటో కార్మిక సంఘం లైన్ ఆటో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని మైపాడు గంగపట్నం రోడ్డు వద్ద ఉన్న సిఐటియు ఆటోస్టాండ్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా పాల్గొని సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో కార్మికుడు సభ్యత్వ నమోదు చేసుకుని జిల్లా ఆటో యూనియన్ బలోపేతానికి పాటుపడాలన్నారు. అలాగే డిసెంబర్ 11, 12 తేదీల్లో ఆత్మకూరులో జరిగే సిఐటియు జిల్లా 11వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, లీగల్ అడ్వైజర్ బొమ్మ శ్యామ్‌రెడ్డి, సిఐటియు మండల అధ్యక్షులు చాన్‌బాషా, సిఐటియు మండల కార్యదర్శి మనోహర్, రైతు విభాగం నాయకులు వేణు, ప్రభుదాస్, వరప్రసాద్, ఆటో స్టాండ్ అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి సంతన్ కుమార్, నరసాపురం, మైపాడు, గంగపట్నం, కృష్ణాపురం, ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భూ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-సంగం

మండలంలోని వెంగారెడ్డిపాళెంలో గిరిజనుల భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కెసి పెంచలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం యానాదుల సంక్షేమ సంఘం బృందం జిల్లా సంఘం నాయకులు వెంగారెడ్డి పాళెంలో గ్రామంలో పర్యటించారు. ఇక్కడ 6 మంది యానాదులకు ప్రభుత్వం 2007లో సర్వే నెంబర్ 944లో 5 ఎకరాల 56 సెంట్లు పంపిణీ చేసిందన్నారు. వీరు కరెంట్ కనక్షన్లు సైతం పొంది వేరుసెనగ పంట సాగు చేసుకుంటున్నారని తెలిపారు. రైతు భరోసా పథకమూ అమలవుతుందన్నారు. ఇటీవల భూములకు సంబంధం లేని వ్యక్తి యానాదుల భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ యానాదులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. దీనిని యానాదుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు స్పందించి యానాదులకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెసి పెంచలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవూరు సుబ్బారావు, ఇండ్ల మల్లి, పుత్తూరు శ్రీనివాసరావు, చెంబేటి ఉష, సాంబయ్య, శీనయ్య, బాధిత గిరిజనులు పాల్గొన్నారు.

బిజెపి అధికారంలోనే ధరల పెరుగుదల



ప్రజాశక్తి-మర్రిపాడు

కేంద్రంలో ఎప్పుడైతే బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిందో అప్పుడే దేశంలో విపరీతంగా ధరల పెరిగాయని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సిఐటియు 5వ మండల మహాసభను ఆదివారం మండల అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి జి.శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలం గా ఉందని, సామాన్యులకు, మధ్యతరగతి కుటుంబాలకు నిరుపయోగంగా మారింద న్నారు. కార్మికులకు రక్షణ లేని పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ విధానాలు కార్మికులు ఉద్యోగుల కష్టజీవులపై దాడి చేసేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటికీ ప్రభుత్వ విధానాలే కారణమని పాలకుల విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలను దశ రత్నాలుగా చేసి పేదలకు భూ పంపిణీ చేయాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించే నాయకులను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల బలిదానాల తర్వాత 12 గంటల పని దినాన్ని 8 గంటల పని దినాలకు తీసుకొచ్చారని తెలిపారు. మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకు రావడంతో రైతులు ఢిల్లీ పరిసర ప్రాంతాలలో 13 నెలలు వీరోచిత పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి రద్దయ్యేలా చేశారని గుర్తు చేశారు. 2024 ఎన్నికల నాటికి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రయివేటుపరం చేసేందుకు కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ పెద్ద ఎత్తున పోరాటాలు చేసి 33 మంది ప్రాణత్యాగం చేయగా రూ.2 లక్షల కోట్లు విలువ చేసే ఉక్కు కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి ప్రయివేటు వ్యక్తులకు 33వేల కోట్లకు అమ్మేందుకు సిద్ధంగా ఉందన్నారు. జిల్లా విభజన తర్వాత ఎక్కువ మంది కార్మికులు పనిచేస్తున్న దామోదర సంజీవయ్య థర్మల్ విద్యుత్ ప్లాంట్‌ను ప్రయివేట్ వ్యక్తులు చేతుల్లో పెట్టేందుకు సిద్ధమవుతుండగా కార్మికులు 293 రోజులపాటు సమ్మె చేస్తున్న పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. అనంతరం సిఐటియు మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా జి.శ్రీనివాసులు, కార్యదర్శిగా బి.రత్నయ్య, ఉపాధ్యక్షులుగా డి.జాన్సన్, రాములమ్మ, సహాయ కార్యదర్శులుగా లక్ష్మి, కరిముల్లా, రాములమ్మ, ట్రెజరరీగా ఓబులేసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆత్మకూరు సిఐటియు నాయకులు హజరతయ్య, నందవరం సిపిఎం నాయకులు మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు సూర్యనారాయణ యూటి ఎఫ్ జిల్లా నాయకులు నాయబ్,మండల గ్రామ సేవకులఅధ్యక్షులు గడి ఓబులేసు, తదితరులున్నారు.



ప్రజాశక్తి-ఎఎస్‌పేటలో ఆదివారం సిఐటియు మండల మహాసభను కార్యదర్శి కొండమూరు హజరతయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భగా జిల్లా కౌలు రైతుల కార్యదర్శి గంట లక్ష్మీపతి మాట్లాడుతూ ప్రభుత్వ రైతుల పక్షపాతి అని చెప్పుకొనే నాయకులు, ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులకు వ్యవసాయ మీటర్ల ఏర్పాటు చేయడం, విద్యుత్ ఛార్జీలు పెంచడం, నిత్యవసర రైతులు పెంచడం ప్రతివిషయంలో రైతులకు భారంగా తయారైందని తెలిపారు. అంగన్‌వాడీలతో వెట్టిచాకిరీ చేయించుకొంటున్నారన్నారు. అనంతరం సిఐటియు మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గౌష్‌బాషా, కార్యదర్శిగా గాయాజ్, మరో 10 మంది సభ్యులతో మండల కమిటీ ఎన్నికైంది. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అస్లామ్, అంగన్‌వాడీ, విద్యుత్, ఆశ, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సుగర్ ఫ్యాక్టరీ జోలికొస్తే ప్రభుత్వం పతనం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని సుగర్ ఫ్యాక్టరీ జోలికి వస్తే ప్రభుత్వం పతనమవుతుందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం



స్థానిక సీతాపాలయ్య భవన్‌లో జరిగిన సిఐటియు మండల మహాసభలో జిల్లా కమిటీ నాయకులు గండవరపు శేషయ్య మాట్లాడారు. 1974 సంవత్సరంలో కోవూరులో ప్రభుత్వం రైతుల భాగస్వామ్యంతో చెరకు కోపరేటివ్ ఫ్యాక్టరీ ఏర్పాటైందన్నారు. అయితే ప్రభుత్వం ఇటీవల జిఒ నెంబర్ 15 రూపంలో ఫ్యాక్టరీని మూసివేయాలని నిర్ణయించిందని తెలిపారు. దానిలో భాగంగా ఉన్న రైతులు తెలపకుండానే వారి అభిప్రాయాలు సేకరణతో సంబంధం లేకుండా దశదశలుగా రైతు వ్యతిరేక విధానాలతో ఫ్యాక్టరీ మూసివేతకు, విలువైన ఆస్తుల అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా దానిలోని ఇంజనీరింగ్ సామగ్రిని పరికరాలను ఇతర ఫ్యాక్టరీలకు తరలించిందని తెలిపారు. ఇప్పుడు 120 ఎకరాల భూమిని రియల్ స్టేట్ వ్యాపారులుకు అమ్మేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసిందన్నారు. దానిలో పనిచేసే కార్మికులకు విఆర్ఎస్ పేరుతో వన్ టైమ్ సెటిల్మెంట్ ప్రయోగించి ఇంటికి పంపించే ప్రయత్నం చేసిందన్నారు. గతంలో ఈ ఫ్యాక్టరీని రైతుల సహకారంతో నడిపి చక్కెర ఉత్పత్తి జరిగేదని తెలిపారు. 3500 మంది రైతులు దీనిలో భాగస్వామ్యం కలిగి తమకు బకాయిలు చెల్లించాల్సి ఉన్నా.. ఎన్నో కష్టనష్టాల ఎదుర్కొని ఫ్యాక్టరీని నిలబెట్టుకో గలిగారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ ఫ్యాక్టరీకి ఉన్న 120 ఎకరాల భూమిపై కన్నేసి వాటిని తెగనమ్మి రూ.400 కోట్లు సంపాదించాలనే ఆలోచనతో ఫ్యాక్టరీ కొల్లగొట్టేందుకు పన్నాగం పన్నిందని విమర్శించారు. ప్రస్తుతం రైతులు వరి పంటకు గిట్టుబాటు ధర లేక చెరకు సాగుపై ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ఇటువంటి పరిస్థితుల్లో సుగర్ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మళ్లీ పునర్‌నిర్మించి కార్మికులను కాపాడాలని సిఐటియు తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం జరిగిన నూతన కమిటీ ఎన్నికలో అధ్యక్ష, కార్యదర్శులుగా పెరుమాళ్ల హరి, షేక్ అప్రోజ్, కమిటీ సభ్యులుగా చెన్నయ్య, ఎస్‌కె.చాన్‌బాషా, బాషా, కుమార్, వెంకటేష్ శ్రీనివాసలు, మారుబోయిన సుబ్బారావు, కరిముల్లా, పాపయ్య ఏన్నుకయ్యారు.

పోలీస్‌స్టేషన్‌లో సివిల్ కేసులు పంచాయితీ



ప్రజాశక్తి-దగదర్తి : చట్టాన్ని అధిగమించి పోలీసులు దగదర్తి పోలీస్ స్టేషన్‌లో సివిల్ కేసులను పంచాయితీ చేస్తున్నారని సిపిఎం నాయకులు కర్ర పోలయ్య ఆరోపించారు. ఈ సందర్భంగా ఆదివారం దగదర్తిలోని జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాధిత మహిళ కోసూరు అమరవాణి మాట్లాడుతూ మండలంలోని పెదపుత్తేడు పంచాయతీలోని రామలింగాపురం గ్రామంలో సర్వేనెంబర్ 439/3విస్తీర్ణం 0.50 సెంట, 286/1 0.50 సెంట్లు 2016లో తన వివాహం సందర్భంగా పసుపు కుంకు కింద తన తండ్రి నారాయణ బాబు చిన్నాన్న, తాత మల్లాల వెంకటస్వామి కలిసి రాసిచ్చినట్లు తెలిపారు. తన నానమ్మ మల్లాల వెంకమ్మ తనకు సర్వే నెంబరు 439/3 0.54సెంట్లు భూమిని వీలునామా ద్వారా రాసిచ్చారని తెలిపారు. అప్పటి నుంచి ఈ భూమిని తన తండ్రినారాయణబాబు సాగు చేస్తూ తనకు ప్రతిఫలం పంపించేవారన్నారు. ఆయన ఆరోగ్యం సరిలేక గత సంవత్సరం చిన్నాన్న మల్లాల వెంకయ్య కౌలుకి ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఆ భూమికి సంబంధించిన కౌలు చెల్లించకపోవడంతో, అదే గ్రామానికి చెందిన తలారి రవికి ఆ భూమిని కౌలుకి ఇచ్చినట్లు తెలిపారు. భూమిని చదును చేసి సాగు చేసుకుంటుండగా మల్లాల వెంకయ్య అడ్డుకుని పోలీస్‌స్టేషన్లో నారాయణ బాబు, తలారి రవిపై కేసు పెట్టడంతో పోలీసులకు సంబంధం లేని కేసుల్లో కూడా రంగప్రవేశం చేసి మల్లాల వెంకయ్యకు అనుకూలంగా మాట్లాడుతూ నారాయణ బాబు, తలారి రవిలను పోలీస్ స్టేషన్‌కు పిలిచి తలారి రవిపై దాడి చేశారన్నారు. బెదిరింపులకు దిగి తమ దగ్గర ఉన్న డాక్యుమెంట్లన్నీ ఫోర్జరీ సంతకాలు అంటూ తమపై దుర్భాషలాడారన్నారు. దీనిపై ఉన్నతాధికారుల ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఈ విషయమై మానవహక్కుల సంఘం, కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది విద్యా చరణం గోపసాని రమేష్, ఒంటేరు సుధాకర్, మంద సీనయ్య, మంద మహేష్, ఈ.గిరి, ఎం.సుబ్రహ్మణ్యం, సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

'కెఎన్‌ఆర్'లో ఎన్‌సిసి డే

ప్రజాశక్తి-నెల్లూరు : 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ కమాండర్ కమాండింగ్ ఆఫీసర్ వినయ్ రామచంద్రన్ ఆదేశాల మేరకు, 75వ ఎన్‌సిసి దినోత్సవం సందర్భంగా బి.వి.నగర్‌లోని కెఎన్‌ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల సెకండ్ ఆఫీసర్ అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు 'లోకల్ ఫర్ ఒకల్' క్విట్ ఇండియా అను అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కవి, రచయిత, సామాజిక కార్యకర్త, విశ్రాంత డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ రాచపాలెం రఘు, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు పి.రమణయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఎన్‌సిసికేడెట్లు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

ప్రజాశక్తి-సీతారామపురం : వివాహేతర సంబంధం కారణంగా వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన ఆదివారం అర్ధరాత్రి సీతారామపురంలోని ఆదర్శ పాఠశాల సమీపాన చోటుచేసుకుంది. సమాచారం మేరకు.. పోరుమామిళ్లకి చెందిన మహిళ అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తితో గత కొన్ని సంవత్సరాలుగా వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తుంది. ఇద్దరి మధ్య తలెత్తిన మనస్పర్థల కారణంగా సదరు మృతుడిని ఆదివారం సీతారామపురంలోని ఆదర్శ పాఠశాల సమీపాన ఉన్న ఓ నివాసం వద్దకు పిలిపించి, అతి కిరాతకంగా నరికి వారి వెంట తెచ్చుకున్న పెట్రోల్‌తో స్కూటర్‌పై మృతదేహాన్ని ఉంచి తగలబెట్టినట్లు నిందితురాలు కడప జిల్లా పోరుమామిళ్ల పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయి నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. అక్కడ నుండి సీతారామపురం పోలీసులకు సమాచారం అందిన వెంటనే ఉదయగిరి సిఐ గిరిబాబు, ఉదయగిరి ఎస్ఐ అంకమ్మ, సీతారామపురం ఎస్ఐ కిషోర్ బాబు ఘటనా స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి నిందితురాలని విచారించి హత్యకు గల పూర్తి వివరాలు తెలుపుతామని పోలీసులు తెలిపారు.

ఆదరణ కేంద్రంలో పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట

విశ్వనాథరావుపేట పంచాయతీ 6వ వార్డుమెంబర్ బొంత సుధీర్ తల్లి బొంత వరలక్ష్మి రెండో వర్ధంతి సందర్భంగా ఆదివారం మండలంలోని భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఎయిడ్స్ ఆదరణ కేంద్రంలో బజార్ సెంటర్లో ఉన్న పేదలకు స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలకు అభాగ్యులకు మనకు తోచిన దాంట్లో సహాయం చేయడం మంచిదని, మానవసేవే మాధవసేవ అని అన్నారు. భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఎయిడ్స్ ఆదరణ కేంద్రాన్ని నడుపుతున్న డాక్టర్ సింహాద్రి ఆదర్శంగా తీసుకొని మనకు తోచిన సాయాన్ని అనాథలకు అందించడం చాలా మేలు చేసిన వారి వాగుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయం-1 వాలంటరీ కిషోర్, షమీవుల్లా, డబీర్ శ్రీధర్, వార్డు మెంబర్ జానకి రామయ్య తదితరులున్నారు.

దాతల సాయం కోసం ఎదురుచూపు..



ప్రజాశక్తి-వింజమూరు : స్థానిక సుజాతనగర్ కాలనీలో నివాసముంటున్న ఎస్‌కె సుల్తాన్ కి రెండు కిడ్నీలు చెడిపోయి దీనస్థితిలో ఉన్న ఆయన దాతల సాయం ఎదురుచూస్తున్నారు. వారి వివరాల మేరకు... సుల్తాన్‌కి ముగ్గురు ఆడపిల్లలు భార్య ఉన్నారు. ముగ్గురు పిల్లలు చిన్నవాళ్లు కావటంతో పనికి వెళ్లలేని పరిస్థితి భర్తను చూసుకుంటూ ఆమె కూడా ఇంటి దగ్గరే ఉంటున్నారు. ఈ స్థితిలో కుటుంబం గడవడం కష్టంగా మారింది సుల్తాన్ గతంలో ఆర్‌టిసి డ్రైవర్‌గా పనిచేశాడు. రెండు సంవత్సరాల క్రితం కిడ్నీ వ్యాధికి గురై బాధపడుతున్నారు. నెల్లూరు అరవింద్ హాస్పిటల్, రామచంద్రారెడ్డి హాస్పిటల్, నారాయణ హాస్పిటల్, తిరుపతి సిమ్స్ హాస్పిటల్‌లో చూపించినా వ్యాధి నయం కాకపోవడంతో విజయవాడ ఆర్‌టిసి హాస్పిటల్‌లో చూపించుకుంటున్నారు. కానీ దూరం కావడంతో దారి ఖర్చులు కూడా డబ్బులు ఉండటం లేదు. ప్రస్తుతం పెద్ద కూతురు సనా కూలి పనికి పోయి తెచ్చే డబ్బులతో కుటుంబం జరుగుతుందని తెలిపారు. దాతలు సహకరించి తగు ఆర్థికసాయం చేయాలని కుటుంబ సభ్యులు కోరారు. ఆర్‌టిసిలో పనిచేసినందు వల్ల డయాలసిస్ పింఛన్ కూడా రావటం లేదని ఆర్‌టిసి వారిని అడిగినా సాయం చేయలేదని తెలిపారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న తమకు దాతలను ఆర్థిక సహాయం అడుగుతున్నామని వారు తెలిపారు. ఆర్థిక సహాయం చేయదలచిన వారు ఫోన్ : 8500877067 నెంబర్‌కి ఫోన్‌పే ద్వారా సాయం చేయాలని కోరుతున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్‌మోపూరు మెయిన్ రోడ్డు నూతన సచివాలయం వద్ద తెనాలికి చెందిన లక్ష్మయ్య(40) అనే వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. కాగా అతను 5 సంవత్సరాల నుండి ఇక్కడే నివసిస్తున్నారని పోలీసులు తెలియజేశారు. గ్రామస్తుల సమాచారం మేరకు అల్లూరు ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి హుటాహుటిన అక్కడకు చేరుకొని మృతికి గల వివరాలను ఆరా తీస్తున్నారు.